
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 25 సెప్టెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





నేడు విజయ్‌కుమార్ యాత్ర రాక

ప్రజాశక్తి-కందుకూరు : ఐఎఎస్ అధికారి, జిఎస్అర్‌కెఅర్ విజయ్ కుమార్ చేపట్టిన ఐక్యతా విజయ పథం యాత్ర సోమవారం కందుకూరు పట్టణానికి చేరుకుంటుందని యాత్ర సమన్వయ కర్త లు డి సతీష్, గోపి, కేశవ్, దమ్ము వెంకీ తెలిపారు. సోమవారం ఉదయం పందలపాడు నుంచి యాత్ర ప్రారంభమై కోవూరు, కొండి కందుకూరు, కందుకూరు (ఎస్సీ ఎస్టీ) కాలనీలో ప్రజలను కలుసు కుంటారన్నారు. అనంతరం సాయంత్రం అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగే బహిరంగ సభలో విజయకుమార్ ప్రసంగిస్తారన్నారు. జులై 23న తడలో యాత్ర ప్రారంభమైందన్నారు. ఐక్యతా యాత్రను జయప్రదం చేయాలని కోరారు.



బహిరంగ సభ జరిగే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

వికలాంగుల అభివృద్ధికి కృషి : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం

వికలాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ప్రాసెసింగ్ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం వద్దనున్న వికలాంగుల నైపుణ్యాభివద్ధి, పునరావాస, సాధికారత సమ్మిళిత కేంద్రం (కాంపోజిట్ రీజనల్ సెంటర్) లో భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ 'అలింకో' వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కాకాణి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, తిరుపతి ఎం ఎం. గురుమూర్తిలతో కలసి పాల్గొ న్నారు. 225 మంది వికలాంగులకు రూ. 38.71 లక్షల విలువగల 316 వివిధ రకాల ఉపకరణ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ వికలాంగులకు అండగా ఉంటూ వారిలో మానసిక స్థైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, భారతీయ కత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో సిఇఒ రవిశంకర్, వికలాంగుల నైపుణ్యా భివద్ధి, పున రావాస , సాధికారత సమ్మిళిత కేంద్రం డైరెక్టర్ రాజ్ మణి పాల్, జిల్లా పరిషత్ సిఇఒ బి చిరంజీవి, వికలాంగుల శాఖ ఎడి అక్బర్ ఆలీ, ఆర్డీఏ పిడి సాంబశివారెడ్డి, తహశీల్దార్ కష్ణ, ఎంపిడిఓ రమేష్ ఉన్నారు.



ఉపకరణాలు అందజేస్తున్న మంత్రి కాకాణి



వైద్య సేవలందిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక డైకస్ రోడ్డు సెంటర్ వద్దనున్న వియానీ హోమ్‌లో శ్రీవత్స చెస్ట్ అండ్ చిల్డ్రన్స్ క్లినిక్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యంశిబిరం నిర్వహించారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.చిరంజీవి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్సలు అందిస్తున్న పిహెచ్‌సిల పిలుపుమేరకు వియానీ హోమ్ లోని పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తు న్నామ న్నారు. ఊపిరితిత్తుల వైద్య నిపుణురాలు డాక్టర్ కె.కళ్యాణి మాట్లాడుతూ జీవన విధానంలో ఆహారపు అలవాట్లు మారడం వల్ల రకరకాల వ్యాధులు ప్రబలు తున్నాయని, ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. విశ్రాంత ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, పిఎంపి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పి.హెచ్.పి రాష్ట్ర కోశాధికారి శాఖవరపు వేణుగోపాల్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, వియాని హోమ్ నిర్వాహకురాలు రమా సిస్టర్, పి.హెచ్.పి నెల్లూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15,16,17 తేదీల్లో

'పిడిఎస్‌యు' రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు : డిసెంబర్ 15,16,17 తేదీల్లో నగరంలో పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలకు విద్యార్థి, మేధావులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు పిలుపు నిచ్చారు. ఆదివారం నగరంలోని డాక్టర్ జి.విజయ్‌కుమార్ మెమోరి యల్ ఆస్పత్రిలో ఈ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన సర్వోదయ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాళిదాసు పురుషోత్తమ్ హాజరై మాట్లాడారు. అనేక సాంఘిక, అభ్యుదయ, విప్లవోద్యమాలకు నిలయమైన నగరంలో పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలు నిర్వహించాలని ఆలోచన రావడం మంచి పరిణామమన్నారు. దేశంలో, రాష్ట్రంలో అనేక మార్పులు సంభవిస్తు న్నాయని, విద్యారంగం సంక్షోభానికి గురై పోతుందన్నారు. జాతీయ విప్లవ వీరుల స్ఫూర్తితో దోపిడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హిందుత్వ శక్తులు బరితెగిస్తున్న సమ యంలో రాష్ట్ర మహాసభలను నెల్లూరులో నిర్వహిం చుకోవడం ప్రాధాన్యత సంతరిం చుకో వడంతో పాటు విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిడిఎస్‌యు జాతీయ కన్వీనర్ ఎం. రామకష్ణ మాట్లాడారు. పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిఎస్ సాగర్, పిఒడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. పద్మ, ఒనిడిఆర్ ప్రసాద్, ఆర్ శరత్ (ఏపిటిఎఫ్), సిహెచ్ శ్రీనివాస్ లెక్చరర్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, రిట్జ్ శ్రీనన్న టైలర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, వెల్లంటి వెంకటేశ్వర్లు (సిఎల్‌సి), పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు అంబేద్కర్, రమణయ్య, మాల్యాద్రి (బిటిఎ), అడ్వకేట్స్ నరసింహారావు, శ్రీకాంత్, నక్కా శీనయ్య, శ్రీకాంత్, ఐఎఫ్‌టియు రమేష్, ఎఐకెఎంఎస్ పోలయ్య, పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు జాకీర్, జిల్లా అధ్యక్షులు సునీల్, నాయకులు షారుక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో నినదిస్తున్న నాయకులు

ఆహ్వాన సంఘం ఏర్పాటు

మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా సర్వోదయ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, అధ్యక్షులుగా బి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఎల్. రాజశేఖర్, కోశాధికారి ఎం. సునీల్ తో సహా 125 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనం



మాట్లాడుతున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : ఉమ్మడి నెల్లూరు జిల్లా విద్యానగర్‌లోని విద్యాన్‌లో 1973-74 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల సహధ్యాయులు ఎం సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కాళిదాసు పురుషోత్తం, మాజీ ఎంఎల్‌సి విటపు బాల సుబ్రమణ్యం, ఆంధ్రభాషోపాధ్యాయురాలు డికె పద్మిని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యాభై ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక వేదికపై కలుసోకోవడం సంతోషకరమని వారు పేర్కొ న్నారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ స్వర్ణోత్సవ వేడుకకు బెంగుళూరు, చెన్నై,,పుణే, హైదరాబాద్ వంటి ప్రాంతాలతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి హాజర య్యారు. వారంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. గత స్మృతులను నెమరు వేసుకుని ఆనందడోలికల్లో ఊగిసలాడారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథులు, సహధ్యా యులను ఆహ్వాన కమిటీ సభ్యులు సత్కరించారు. మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఎం సూర్య ప్రకాశరావు, సుబ్బరామయ్య, సుబ్బారెడ్డి, నరసిం హులు, టివి రమణయ్య, ప్రకాశం, తిరుపతి జిల్లాల బాధ్యులు ఎస్‌కె ఖాజా మొహీద్దీన్, కె పెంచలరెడ్డి తదితరులు హాజరయ్యారు.



హాజరైన పూర్వ విద్యార్థులు

'ఇంటూరి' పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి అనుబంధ ఆర్యవైశ్య నాయకుడు, కందుకూరు నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు మోదడుగు వెంకటేశ్వర్లు శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కందు కూరులోని సంకల్ప ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఆస్పత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించారు. డాక్టర్‌తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు ఉన్నారు.



పరామర్శిస్తున్న ఇంటూరి

సిమెంట్ నాణ్యతపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లూరు : నాగార్జున సిమెంటు ఫ్యాక్టరీ నుంచి కొత్తగా విడుదలైన ఎలాంటి గ్రేడులు లేని పి పి సి సిమెంటునే భవన నిర్మాణాలకి వినియోగించాలని నెల్లూరు, ప్రకాశం నాగార్జున సిమెంట్ సేల్స్ ప్రతినిధి జ్యోతిశ్వరరావు అన్నారు. నాగార్జున సిమెంటు డీలరు జి సురేష్ అధ్యక్షతన భవన నిర్మాణ బేల్దారి మేస్త్రీలతో గ్రేడ్ లేని నాగార్జున సిమెంట్ వినియోగం పై అవగాహన సదస్సు గుడ్లూరు మెయిన్ బజార్‌లోని సిమెంటు నిలవ భవనాల వద్ద ఆదివారం జరిగింది. వాతావరణంలో వచ్చిన పెను మార్పులు వల్ల ప్రస్తుతం వినియోగిస్తున్న గ్రేడ్ సిమెంట్ 10 ఏళ్ల కంటే ఎక్కువ రోజులు పనిచేయదని, 53 గ్రేడ్ తో నిర్మించిన భవనాలన్నీ పగుళ్లు వస్తున్నాయన్నారు. ఇది గమనించిన నాగార్జున సిమెంటు ఫ్యాక్టరీ వారు ప్రస్తుత వాతావరణానికి అనుకూలంగా ఉండే గ్రేడు లేని పి పి సి సిమెంట్‌ని విడుదల చేశారన్నారు. భవన నిర్మాణ ముఠామేస్త్రిలు బేల్దారి మేస్త్రీలు పాల్గొన్నారు.

చంద్రబాబు అభిమాని మృతి

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుతో కలత చెంది తీవ్ర అస్వస్థతకు గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అభిమాని ఆదివారం చనిపో యాడని టిడిపి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈనెల 9వ తేదీన చంద్రబాబుని అరెస్టు చేయగా అదే రోజు సాయంత్రం ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామంలోని ఆది ఆంధ్ర కాలనీకి చెందిన ఎండ్లూరి చిన్న కోటయ్య తన ఇంట్లో టీవీ చూస్తూ చంద్రబాబు అరెస్టు వార్తలతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఒంగోలులోని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ 11 రోజులు చికిత్స అనంతరం రిమ్స్ హాస్పిటల్ లో చేర్చారు. ఆదివారం చిన్న కోటయ్య మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలోని టిడిపి నాయకులు చిన్నకోటయ్య మతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.



ఎండ్లూరి చన్న కోటయ్య (ఫైల్)

కత్తితో దాడి- ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కత్తితో దాడి చేసిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. తోటపల్లిగూడూరు మండలం తోటపల్లి పంచాయతీ మజర కామాక్షినగర్ ప్రాంతానికి చెందిన ఎంబేటీ శివయ్య, ఫ్రైడ్ రైస్ వ్యాపారి మురళీలపై అదే ప్రాంతానికి చెందిన ఈదూరు సింహాద్రి అనే యువకుడు మొద్దుకత్తితో దాడికి పాల్పడ్డాడు. వినాయక విగ్రహం వద్ద బూతులు మాట్లాడుతున్న సింహాద్రిని గ్రామ పెద్ద శివయ్య సున్నితంగా మందలించి వస్తున్న సమయంలో సింహాద్రి వెనుక వైపు నుంచి మొద్దు కత్తితో దాడి చేశాడు. ఈ నేపథ్యంలో నిందితుడు సింహాద్రి కోసం గాలిస్తున్న మురళిపై కూడా దాడికి పాల్పడ్డాడు. దాడిలో గాయపడిన వారిని చికిత్స కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. దాడి ఘటనతో కామాక్షినగర్లో ఉద్రిక్తత నెలకొంది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి -కందుకూరు : ఈ నెల 25వ తేదీన సోమవారం ఉదయం 8:30 నుంచి 12:30 వరకు 11 కెవి కందుకూరు పామూరు రోడ్డు ఫీడర్‌లో లైన్‌కు తగిలే చెట్ల కొమ్మలను తొలగి ంచేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేయునున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసిహం తెలిపారు. ఈ ఫీడర్ కింద ఉన్నటువంటి గణేష్ నగర్, కేసర గుంట కాలనీ, పామూరు రోడ్డు టొబాకో బోర్డ్ ఏరియా, కొత్త కుమ్మరిపాలెం, గాయత్రీ నగర్, ప్రశాంతి కాలనీ, ఎర్ర వడ్డీ పాలెం, పామూరు బస్టాండ్ ఏరియా, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జీవితమంతా మాయలు, మోసాలేనని, అతనికి దోచుకోవటం దాచుకోవడం తప్ప ప్రజలపై ప్రేమ లేదని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ కందుకూరులోని టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 11వ రోజుకు చేరాయి. ముస్లిం మైనారిటీ కమిటీ, నూర్ భాషా నేతల ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగాయి. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం, ముస్లిం సోదరులతో కలిసి నాగేశ్వరరావు దీక్షలల్లో కూర్చున్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, వైసిపి అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అవినీతి గురించి ప్రజలందరికీ బాగా తెలుసన్నారు. ఇసుక, గ్రావెల్, మద్యం, రేషన్ బియ్యం దందాలు, వ్యవసాయ మీటర్లు, జగనన్న కాలనీలు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నింటిలోనూ అవినీతి కనిపిస్తుందన్నారు. అబద్ధపు హామీలతో ముస్లింల ఓట్లు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి, నాలుగేళ్లలో మైనారిటీలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజ కవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, ముస్లిం మైనారిటీ నాయ కులు షేక్ ఫిరోజ్, మాబాషా, ఖలీల్, నాగూర్, రూబీ, జియావుద్దీన్, గౌస్, కరీం, జిల్లెల్ల మూడి మస్తాన్, తిరుపాలు, బాబు, రహంతుల్లా ఉన్నారు.

పొదలకూరు : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో బాబుతో నేను కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు చేపట్టారు. మండలాధ్యక్షుడు తలచీరు. మస్తాన్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకష్ణమ నాయుడు, పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున్ నాయుడు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబుకి సంఘీభావంగా ఉత్తరాలు రాసి,పోస్ట్ చేశారు. టిడిపి నాయకులు కలిచేటి.ప్రభాకర్ రెడ్డి,కోడూరు. పెంచల భాస్కర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,గూడూరు. శ్రీనివాసులు,జమీర్,బక్కయ్యనాయుడు, సుధాకర్, బాబు, నరసింహులు యాదవ్,రవీంద్ర ఉన్నారు.



పొదలకూరులో..

'వావిళ్ల సాహితీ వికాసం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

వజ్జల సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రేబాల లక్ష్మి నరసా రెడ్డి (జూనియర్) స్మారక భవనం (ఎ.సి) హాలులో వావిళ్ల సాహితీ వికాసం గ్రంథావిష్కరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి విఠపు బాల సుబ్రహ్మణ్యం వావిళ్ల సాహితీ వికాసం గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ "వావిళ్ళ సంస్థ 170 ఏళ్లలో ఆంధ్ర సంస్కత సాహిత్యాలకు చేసిన సేవ శ్లాఘనీయమని పేర్కొన్నారు. ఈ పుస్తకంలో వావిళ్ల వారితో సంబంధమున్న పండితులు, వావిళ్ళ ప్రచురించిన పుస్తకాల ముఖచిత్రాలు ఉన్నాయన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన కాళిదాసు పురుషోత్తం మాట్లాడుతూ వావిళ్ళ సంస్థ ఆంధ్ర వ్యాయమునకు చేసిన కషి అనిర్వచ నీయమన్నారు. సాహిత్య విమర్శకులు మాచవోలు శివరామప్రసాద్ మాట్లాడుతూ వావిళ్ళ వారు చేసిన సాహిత్య సేవను కొనియాడారు. పుస్తక రచయిత వెంకటరమణ మాట్లాడుతూ 170 సంవత్సరాల వావిళ్ళ సంస్థ చరిత్రను ఇప్పటి వారికి అందించడానికి 12 సంవత్సరాలు పరిశోధించి ప్రచురించినాను అని తెలిపారు. పుస్తకం పరిశోధనలో తన భాగస్వామి వెంకటలక్ష్మి సహకరించిందని తెలిపారు. పానాక కనకమ్మ ట్రస్ట్ సభ్యులు సురేంద్రనాథ్ రెడ్డి ఇతర ట్రస్ట్ సభ్యులు వర్ధమాన సమాజ సభ్యులు పాల్గొన్నారు.



వావిళ్ల సాహితీ వికాసం పుస్తకావ్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, తదితరులు

కందుకూరు : 'స్నేహ మధురిమలు' పుస్తక పరిచయ కార్యక్రమం ఆదివారం కందుకూరు జనార్ధన్ స్వామి కళ్యాణమండపంలో జరిగింది. సభలో రచయిత ఇనకొల్లు మస్తానయ్య రచయించిన వచన,గేయ,కథాసంపుటి స్నేహ మధురిమలు పుస్తకంపై సమీక్ష జరిగింది. ఈ సభలో సాహిత్య వేత్తలు సాహిత్యకారులు పాల్గొని మాట్లాడారు. ఇనకోల్లు మస్తానయ్య రచయించిన పుస్తకం తన స్వీయ అనుభవాలు జ్ఞాపకాలు ఈ పుస్తకంలో పొందు పరిచారన్నారు. స్నేహం అంటే మధురమైనదని.. జీవితంలో ప్రతి ఒక్కరికి పాఠశాల నుంచి స్నేహం మొదలవుతుందన్నారు. చిన్ననాటి స్నేహం కలకాలం నిలిచి ఉంటుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి గణపతి రాజు శేషగిరిరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా యు.వి రత్నం, భాస్కర మూర్తి, వి.వి.శేషయ్య, చెరుకూరి శ్రీనివాసులు, గాండ్లహరిప్రసాద్, బి.వి.రమణ, ఎ.పద్మావతి, వేల్పుల ప్రభుదాసు, బొబ్బా శ్రీరామమూర్తి ,పానుగంటి వెంకటేశ్వర్లు, సి.హెచ్.సుబ్బారావు, జి.వెంకటస్వామి, నల్లమల్లి శేషు, వాడపల్లి భాస్కరరావు, ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు. తొలుత ఇనకోల్లు మస్తానయ్య రచయించిన పుస్తకం స్నేహ మధురిమలు ఆవిష్కరించారు.

వైసిపిని సాగనంపాలి : ఇంటూరి

ప్రజాశక్తి - లింగసముద్రం : టిడిపి, జనసేన సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి సాగనం పాలని, రాష్ట్రంలో ఆరాచక పాలనపై పవన్‌కళ్యాణ్ మొదటి నుంచి పోరాటం చేస్తున్నారని,రానున్న ఎన్నికల్లో టిడిపితో కలిసి పోటీ చేస్తామని చెప్పడం శు భసంకేతమని టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన లింగసముద్రంలోని వేముల అంజయ్య కళ్యాణ మండపంలో జనసేన ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. టిడిపి నాయకులు చల్లా శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు, జనసేన మండల అధ్యక్షులు అంగులూరి నరసింహారావు, నియోజకవర్గం జనసేన ఐటి విభాగం ఇన్‌చార్జీ బింకం నరేంద్ర, టిడిపి,జనసేన నాయకులు,రెండు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.



పరీక్షా కేంద్రంలో పర్యవేక్షస్తున్న ఎంఇఒ జయరామ నాయుడు

పలుచోట్ల 'అక్షర చైతన్యం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వయోజనులకు అవగాహన కల్పించాలన్నదే అక్షర చైతన్యం ఉద్దేశ్యమని ఎంఇఒ -2 డి. నాయుడు పేర్కొన్నారు. మండలంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, వయోజన విద్య ఆంధ్రప్రదేశ్ సంయుక్త నిర్వహణలో ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలు జరిగాయి. ఎంఇఒ జయరామ నాయుడు వరిగొండ పరీక్ష కేంద్రాన్ని పరి శీలించారు.జయరామ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలు తెలుసుకోవడం, సంబంధిత ధ్రువపత్రాలను చదివి కనీసం సంతకం చేయడం వంటి కార్యక్రమంలో భాగంగా ఈ అక్షర చైతన్యం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారుసౌత్ ఆములూరులోని ప్రాథమికొన్నత పాఠశాలలో 95 శాతం వయోజనులు పరీక్షకు హాజరైనట్లు పరీక్ష కేంద్ర పర్య వేక్షకులు షేక్. అహ్మద్ భాషా తెలిపారు. అందుకోసం కషి చేసిన గ్రామ వలెంటీర్లను అహ్మద్ బాషా ప్రత్యేకంగా అభినందించారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సునీజ, డిజిటల్ అసిస్టెంట్ బి. మస్తాన్ పరీక్ష నిర్వహించారు.

వెంకటాచలం : అక్షర చైతన్యం కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేయబడిన వయోజనులకు ఆదివారం పిలిమినరీ అవాలేషన్ టెస్ట్- 2 నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎన్ భాస్కరరావు , వి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో 2707 మంది వయోజనులకు గాను2628 మంది వయోజనులు పరీక్షకు హాజరయ్యారన్నారు. సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరిగాయి.

స్థల కేటాయింపులో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో బధిరుల అసోసియేషన్ భవన నిర్మాణానికి అవసరమైన పత్రాలను ప్రభుత్వానికి అందజేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అందువల్లనే భవన నిర్మాణానికి స్థల కేటాయింపులో ఆలస్యం అవుతుందని, మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్‌జిఒ భవన్‌లో హియరింగ్ హ్యాండీ క్యాప్ రాష్ట్ర అధ్యక్షుడు వి.కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బధిరుల ప్రపంచ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా బధిరుల అసోసియేషన్ నాయకులు వికలాంగుల, చెవిటి, మూగ వారికి సంబంధించిన అనేక సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వికలాంగులకు, చెవిటి, మూగవారికి రిజర్వేషన్ల ప్రకారం ఖాళీగా ఉన్న ఉద్యోగులన్నింటిని ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని కోరినట్లు తెలిపారు. ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటస్వామి బదిరిల సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య, జిల్లా కార్యదర్శి టి గంగాధర్, మాధవరెడ్డి, టి శివ ప్రసాద్, పి మల్లేశ్వరరావు, సంధ్యారాణి, పివి సాహితి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్నారెడ్డి సురేష్‌రెడ్డి

చంద్రబాబు అరెస్టు సరికాదు : టిడిపి

తోటపల్లిగూడూరు : మాజీ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అని టిడిపి మండల కన్వీనర్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వరకవిపూడిలో తెలుగు బాప్టిస్ట్ చర్చిలో చంద్ర బాబు విడుదల కోరుతూ ఆది వారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి చంద్రబాబు అరెస్టును తీ వ్రంగా ఖండించారు. కేవలం టిడిపికి ప్రజల్లో ఆదరణ పెరుగు తుండడాన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి జీర్ణించుకోలేక చంద్రబాబు అరెస్ట్ కు కుట్ర పన్నారని విమ ర్శించారు. టిడిపి మండల కార్య దర్శి ముత్యాల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ చావా కోట య్య నాయుడు, సర్పంచ్ ఇం గిలాల వెంకట చైతన్య కుమా ర్, ఊటుకూరు అవినాష్, నెల్లి పూడి సుధాకర్, దారా వెంకటే శ్వర్లు, చింతా సీతారామయ్య, కోటేశ్వరరావు, ఊటుకూరు శ్రీ నివాసులు ఉన్నారు.

బాధితురాలిని ప్రభుత్వమే ఆదుకోవాలి


ఆర్‌డిఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న హ్యూమన్ రైట్స్ నిర్వాహకులు

ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్ దగదర్తి మండలం దామవరం గ్రామ అరుంధతీయవాడకు చెందిన అత్యాచారానికి గురైన ఆమెకు బాలికకు ఆర్థిక సహకారం, నివేశన స్థలం, సాగుభూములను ఇచ్చి, ప్రభుత్వం ఆదుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ మైనంపాటి ఏసురత్నం తదితరులు ఆర్‌డిఒను కోరారు. ఈ మేరకు ఆర్.డి.ఒ. కార్యాలయ డి.ఎ.ఒ. సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ దామవరం గ్రామ వలంటీర్‌గా పని చేస్తున్న కుక్కుమల్లి సందీప్ బాలిక తల్లితో వివాహేతర సంబంధం కలిగి, బాధితురాలిని కిడ్నాప్ చేసి, 14ఏళ్ల బాలికను బలవంతంగా పెళ్లి చేసుకుని, ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ విషయం బాధితురాలి తండ్రి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీకి తెలిపిన మీదట తాము కావలి డి.ఎస్.పి.కి ఫిర్యాదు చేయగా పోలీసులు స్పందించి, సందీప్‌ను, బాలిక తల్లిని అరెస్ట్ చేశారని తెలిపారు. చిన్న వయసులోనే బాలికపై జరిగిన అఘాయిత్యానికి అధికారులు స్పందించి, ఆమెకు పునరావాసం కల్పించి, ఆమె చదువుకునేలా ఏర్పాట్లు కల్పించి, ఆదుకోవాలని వారు కోరారు.

ఉచిత వైద్యశిబిరం



ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని నటరాజ ప్రజావైద్యశాలలో ఆదివారం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50వ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నందుసేవా ఫౌండేషన్ జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలందించిన ఫౌండేషన్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గంగినేని కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-దగదర్తి : ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎంపిపి ప్రసాద్ నాయుడు కోరారు. మండలంలో విద్యుత్తు రెవెన్యూ, హౌసింగ్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని జిల్లా ఉన్నతాధికారులు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించిన మండల స్థాయి అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధికి అహర్నిశలు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్న సమస్యలు పరిష్కరించని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా హౌసింగ్ సంబంధించి టిడిపి నాయకులు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా కోర్టులు ఆశ్రయించి జగనన్న ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అడ్డుకొని పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. 3వ తేదీ నుండి జరగబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి పేద ప్రజల ఆరోగ్యం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్ : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి మల్లి అంకయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పోర్తి నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 25న జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాలు అందజేస్తామని, 26న రీజనల్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతామని తెలిపారు. పర్మినెంట్ వర్కర్ల చిన్నచిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, పట్టణ అధ్యక్షుడు, యెండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, ప్రభావతి, రాజేష్, గుంజి అంకయ్య, పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

1న వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీ ఆదివారం సుగర్, బిపి, వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. వైద్య శిబిరం పట్టణంలోని శ్రీ షిరిడి సాయిరాం కళాశాలలో ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఇలాంటి తక్కువ ఖర్చుతో వైద్యం మరి ఎక్కడా లేదని సుగర్, బిపి ఉన్న ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

స్కూటర్ మెకానిక్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గం స్థాయి స్కూటర్ మెకానిక్స్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గ స్కూటర్ మెకానిక్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ వైద్యశాల ఎమ్‌డి డాక్టర్ జె.ప్రణీత్, సిఐ జి.వేణు, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు పట్టణంలోని హీరో హోండా, బజాజ్, టివిఎస్ షో రూమ్‌ల యాజమాన్యం పలు ఆటో ఫైనాన్స్ నిర్వాహకులు కార్యవర్గ సభ్యులు స్కూటర్ మెకానిక్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు ఆత్మకూరు ఆర్‌టిసి డిపో నుండి కార్యక్రమం నిర్వహించనున్న త్రికోటేశ్వర కళ్యాణ మండపం వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వీరితోపాటు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఆహ్వానిస్తూ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు మాట్లాడుతూ పట్టణంలో టూ వీలర్స్ అసోసియేషన్ సభ్యుల కార్యవర్గం ఏర్పాటు కావడం సంతోషకరమని, ఈ కార్యవర్గానికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని తెలియపరిచారు. డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ మెకానిక్ సభ్యులందరూ ఒక కమిటీగా ఏర్పడడం సంతోషకరమని ఈ కార్యవర్గ సభ్యులకు ఏవైనా ప్రమాదం సంభవించిన సమయంలో తన నుండి పూర్తి సహకారం అలాగే రాయితీ వైద్యం అందిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు కాంతయ్య, అన్వర్ భాషా, ఆత్మకూరు కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు మతిన్, హసీన్‌లు మాట్లాడారు. ఆత్మకూరు నియోజకవర్గం స్కూటర్ మెకానిక్స్ నూతన కార్యవర్గంలో 75 మంది సభ్యులు సభ్యత్వం తీసుకున్నారు. వీరందరికీ అతిథులతో ఐడి కార్డులను అందించారు. అలాగే నూతన కార్యవర్గ సభ్యులందరికీ సన్మానం నిర్వహించారు.

మంత్రి బొత్స వ్యాఖ్యలు దారుణం

ప్రజాశక్తి-కావలి : పాత పెన్షన్ విధానం (ఓపిఎస్), కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రెండూ ముగిసిపోయిన అధ్యాయాలు అని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అనడం, ఇప్పుడు ఉన్నది గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) మాత్రమే అని మాట్లాడటం ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేయడమే, అని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య ప్రకటనలో విమర్శించారు. వారం రోజులకే, సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి, ఇప్పుడు మాట మార్చడం ఈ ప్రభుత్వానికి మాట తప్పడం, మడమ తిప్పటం అలవాటు అయిపోయిందని ఎద్దేవా చేశారు. ఉపాధ్యాయులు వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారన్నారు.

'వందే భారత్'కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-కావలి రూరల్ : ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన 9వ వందే భారత్ రైలును ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదివారం కావలి రైల్వే స్టేషన్ వద్ద పచ్చ జెండా ఊపి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రయాణికుల సౌకర్యార్థం తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణించే విధంగా మంచి ఆధునీకరణమైన భోగీలతో ఇలాంటి టెక్నాలజీ కలిగిన వందే భారత్ లాంటి రైలును ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, గుర్రం వెంకటేశ్వర్లు, నాయుడు రాంప్రసాద్, ఈతముక్కల చందు, డేగ రాము, కనుపర్తి రాజా, తదితరులు పాల్గొన్నారు.

'అక్షర చైతన్యం' కేంద్రాల్లో పరిశీలన




ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని పాఠశాలల్లో జరుగుతున్న అక్షర చైతన్యం పరీక్ష కేంద్రాలను ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్, కృష్ణంపల్లి మెయిన్, నేలటూరు పాఠశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని సచివాలయ పరిధిలో ఉన్న పాఠశాలలో అక్షర చైతన్యం-2 కింద నిరక్షరాసులుగా ఎన్నికైన అభ్యాసకులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లను, అబ్జర్వర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, ఎంఇఒ-1, 2, కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

30రోజుల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు

జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్



ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు

30 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేస్తామని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ అన్నారు. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా ఇప్పటి వరకు విధులు నిర్వహించిన బి.వెంకటసుబ్బయ్యకు ఉద్యోగోన్నతిపై తిరుపతి కార్పొరేట్ ఆఫీస్‌లో ఎనర్జీ ఆడిట్ విభాగం జనరల్ మేనేజర్‌గా నియమిస్తూ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు జిల్లా పుంగనూరులోని విద్యుత్ శాఖ ఆపరేషన్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వి.విజయన్‌కు ఉద్యోగోన్నతిపై జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఇగా నియమించి ఖాళీగా ఉన్న జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పోస్టును భర్తీ చేసింది. ఎస్ఇగా బాధ్యతలు స్వీకరించిన వి.విజయన్ సంస్థ అభివృద్ధికి ఏ విధంగా కృషి చేస్తారో ఆయన మాటల్లో..

ప్రశ్న.. జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా భాధ్యతలు స్వీకరించిన మీరు ఏయే సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తారు..?

జవాబు. ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో విద్యుత్‌కు సంబంధించి అన్ని మౌలిక వసతులు సమకూర్చాం. వినియోగదారుడు విద్యుత్ సర్వీసు మీటర్ కు ధరఖాస్తు చేసుకున్న వెంటనే సర్వీసును ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలోపు మంజూరు చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. వినియోగదారులకు మెరుగైన అంతరాయలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం తొలి ప్రాధాన్యతగా తీసుకుని, అధికారులందరినీ కలుపుకుని ముందుకు పయనిస్తాం. తనపై నమ్మకంతో జిల్లా ఎస్.ఇ.గా నియమించిన దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావుకి మంచిపేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం. ముఖ్యంగా జిల్లాలో విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తాం.

ప్రశ్న. వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్స్, లైన్లు, సర్వీసులకు జియో ట్యాగింగ్ చేయడంలో జిల్లా వెనుకబడిదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అవి నిజమేనా..?

జవాబు. ఎపి ఎస్‌పిడిసిఎల్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జిఐఎస్ సర్వే వ్యవసాయ విద్యుత్తు సర్వీసుల (ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్స్, సర్వీసులకు జియో ట్యాగింగ్ పనులు జిల్లాలో సక్రమంగా నిర్వహిస్తున్నాం. తాను జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈ పనులు మరింత వేగవంతం చేశాం. అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో జియో ట్యాగింగ్ సర్వే పూర్తి స్థాయి లో నిర్వహించాం. జిల్లాలోని 79 సెక్షన్లకు సంబంధించిన ప్రాంతాల్లో వంద శాతం జియో ట్యాగింగ్ సర్వే పూర్తి చేశాం. విద్యుత్తు సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ చేశాం. విధి నిర్వహణలో సిబ్బంది ప్రతిఒక్కరూ సేఫ్టీ కిట్స్ ధరించే విధంగా చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలకు చెందిన విద్యుత్తు ఛార్జీలు మొండి బకాయిల వసూలుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. జిల్లాలో విద్యుత్తు ఛార్జీల మొండి బకాయిల వసూలుకు సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. బిల్లులు చెల్లించని వినియోగదారులకు నోటీసులు అందజేస్తున్నాం. విద్యుత్తు ఛార్జీల వసూళ్లకు సెలవు రోజుల్లో సైతం వసూలు కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకున్నాం. విద్యుత్తు సంస్థలో మొండి బకాయిల జాబితాను సిద్ధం చేసి వసూళ్లు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. వినియోగదారులు విద్యుత్తు ఛార్జీలను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి, నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు సహకరించాలి.

ఉచిత వైద్య శిబిరం జయప్రదం



ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి రవి నర్సింగ్ హోమ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కావలి, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నెల్లూరు, శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజీ వారి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరం జయప్రదమైంది. జి.వంశీ, బి.శ్రీనాథ్, జి.హజరత్, ఐ.శివ రఘునాథ్, బి.భాగ్యరాజ్, జి.అనీల్ కుమార్, ఎన్.నరేష్, ఎమ్.సుజన్, టి.శివకుమార్, ఎమ్.క్రిష్ణ కిశోర్‌ల దాతృత్వంతో శ్రీనివాస జూనియర్ కళాశాలలో వైద్య శిబిరాన్ని డాక్టర్.పి.శివ ప్రసాద్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి శివప్రసాద్, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎం.ఉమాచంద్ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో సంయుక్త సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.కోటేశ్వర రావు, మాలకొండయ్య, సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌భాషా, నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నుండి కామయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రఫీ, ఖాదర్ బీ, హరినాద్ రెడ్డి, కె.నారాయణ, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని వాలెంటీర్స్ సేవలు అందించారు. కార్యక్రమానికి అవసరమైన ఖర్చు మొత్తం భరిస్తున్న ఎమ్.క్రిష్ణ కిషోర్ టీం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


ఎంఎల్ఎ రామిరెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

అభివృద్ధికి టిడిపి అడ్డు : రామిరెడ్డి

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలో అభివృద్ధి పనులను పదేపదే అడ్డుకుంటున్న ఘనత టిడిపిదేనని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 9 గ్రామాల్లో 1273 జగనన్న ఇళ్ల నిర్మాణాలను అడ్డుకొని ప్రజల కడుపు కొడుతున్న ఘనత టిడిపి దేనిని విమర్శించారు. గూడు కల్పించాలన్న ఉద్దేశంతో స్థలంతో పాటు ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలన్న తమ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడం దారుణమన్నారు. రాబోయే ఎన్నికలలో తమ ప్రభుత్వానికి రాబోయే భారీ మెజారిటీని అడ్డుకోవాలని దురుద్దేశంతోనే టిడిపి నాయకులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజలందరికీ పాలనను అందుబాటులో తీసుకురావాలన్న ఆలోచనతో తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేసినట్లుగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కూడా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కల్లా అత్యుత్తమ సంక్షేమ కార్యక్రమంగా నిలబడబోయే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కార్యకర్తలు, వలంటీర్లు, వార్డు మెంబర్లు నాయకులు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి తమవంతు కృషిచేసి పేద ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలిచేలా, ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మండలంలో నెలకొని ఉన్న రెవెన్యూ సమస్యలపై గతంలో కలెక్టర్‌తో చర్చించి ఉన్నామని, వచ్చే శనివారం మళ్లీ కలెక్టర్‌తో సమావేశమై సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. మండలంలో నోషనల్ ఖాతాల తొలగింపు, వంశ పారంపర్యంగా సంక్రమించాల్సిన ఆస్తులకు రెవెన్యూ హక్కు పత్రాలు చుక్కల భూముల పరిష్కారం విషయమై ఇప్పటికీ కావలి ఆర్‌డిఒ, దగదర్తి తహశీల్దార్ వారికి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులకు అడ్డంకులు కలిగితే తమ దృష్టికి తెస్తే తాను సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఒ విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి రెహమాన్, ఎస్ఐ విజయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ జడ రాయి, ఎంపిపి తాళ్లూరు ప్రసాద్ నాయుడు, ఎపి పోలీస్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ పోలేపల్లి అనిల్‌కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపిలు పొట్టికాళ్ల తిరుపతయ్య, ఎంసిటిసి, మండల వైసిపి యూత్ కన్వీనర్ మహేష్ నాయుడు, నాయకులు తాళ్లూరు శేఖర్ నాయుడు, గిరినాయుడు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా అభ్యంతరాలపై పరిశీలన

ప్రజాశక్తి-దగదర్తి : ఓటర్ల జాబితాలో తప్పుడు ఫిర్యాదుల అందితే కఠిన చర్యలు తప్పవని కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ హెచ్చరించారు. ఒకే వ్యక్తి ఐదు మంది కంటే ఎక్కువ మంది పోయి ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల నియమావళి, నిబంధనలు అంగీకరించవని ఆయన పేర్కొన్నారు. అట్టి ఫిర్యాదులను పరిగణలోకి తీసుకోబోమని తెలిపారు. అనంతరం జైలు శిక్ష, జరిమానా విధింపు శాశ్వతంగా ఓటు హక్కును తొలగించడం వంటి చర్యలు తప్పవన్నారు. తడకలూరు వెలుపోడు గ్రామాలలో వచ్చిన అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన జరుపుతున్నామని, తప్పుడు ఫిర్యాదులు ఉన్నట్లు తేలితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని తూర్పు ఎర్రబెల్లి చెరువు అభివృద్ధి పనులను ఆదివారం ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ తూర్పు ఎర్రబెల్లి గ్రామానికి చెందిన చెరువు అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.84 లక్షలు మంజూరు చేసిందన్నారు. సర్పంచ్ బండారు ఏసన్న, ఎంపిటిసి హైమావతి, ఎంపిపి బడ్డు అనురాధ, మండల కేంద్రం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు మాధవరెడ్డి, బండారు చంద్ర, వెంకటేశ్వర్లు, ఉండేలా శేఖర్ రెడ్డి, పిన్నిబోయిన కొండయ్య పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట : వెంకటమహేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ విజయవాడ వాస్తవ్యులు బాదం సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు బాదం గంగాధర్ వెంకటేశ్వర రావు ఆదివారం ఆదరణ కేంద్రంలో 35మందికి అన్నదానం నిర్వహించారు. కావలి శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి సౌజన్యంతో ఆదరణ కేంద్రంలోని అనాథలకు, బాధితులకు పౌష్టికాహారం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట్ మహేశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుర్గకిషోర్, ఆదరణ కేంద్రం నిర్వాహకులు సింహాద్రి, సేవాసంస్థలు ఇస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ సంస్కరణలతో ప్రజలపై దోపిడీ


మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్

విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై దోపిడీ జరుగుతుందని వామపక్షాల నాయకులు పేర్కొన్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలపై ఆదివారం సిపిఎం కార్యాలయంలో వామపక్షాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు కే నాగరాజు, సిపిఐ (ఎంఎల్) నాయకులు కే లక్ష్మిరెడ్డి, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) నాయకులు కరవధి భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై భారాల మోపుతుందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలలో భాగంగానే కరెంటు ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచుతుందని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని, సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాగేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రకరకాల పేర్లతో ప్రజల నుండి దోపిడీ చేస్తున్నారని, తీవ్రంగా ప్రభుత్వ విధానాలను ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంటు ఛార్జీలు అనేకసార్లు పెంచి ప్రజలపై భారం మోపిందని, మళ్లీ ట్రూ అప్ ఛార్జీలు, ఇతర ఛార్జీల పేరుతో రూ.100 వస్తున్న కరెంటు బిల్లు ఇప్పుడు సుమారు రూ.300 అయిందని, రూ.300 బిల్లు రూ.600కు చేరిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని ప్రజలపై భారాలు మోపవద్దని హితవు పలికారు. స్మార్ట్ మీటర్లు పెట్టే విధానం ఉపసంహరించుకోవాలని, గతంలో టిడిపి ప్రపంచ బ్యాంకు విధానాలలో భాగంగా విద్యుత్ ఛార్జీలను పెంచడంతో ప్రజలు తీవ్రమైన పోరాటాలు చేసి ఆ పార్టీని ఇంటికి పంపడం జరిగిందన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై వ్యతిరేకిస్తూ 27వ తేదీన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన నాయకు రాలు కె.శ్యామలమ్మ, సిఐటియు నాయకులు పి.తిరు పాలు, ఎఐటియుసి నాయకులు మల్లి అంకయ్య, పాల్గొన్నారు.

సిపిఎం పాదయాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి


మాట్లాడుతున్న అజయ్‌కుమార్

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉదయగిరి మెట్ట ప్రాంత అభివృద్ధి కోసం అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి 13వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే ఈ సిపిఎం పాదయాత్ర 3 దళాలుగా ప్రారంభమై జిల్లాకు చేరుతాయన్నారు. రామాయపట్నం నుండి ఒకదళం, సీతారామపురం మండలం బసినాపల్లి నుండి మరొక దళం, రాపూర్ నుండి ఇంకో దళంతో పాదయాత్ర మూడు ప్రాంతాల నుండి ఈ పాదయాత్రలో చేపడతామన్నారు. జిల్లాల విభజన తర్వాత నెల్లూరు జిల్లాకి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. జిల్లాలో 38 మండలాల్లో చెప్పుకోదగ్గ ఫ్యాక్టరీ ఒకటి లేదని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ వలసల నివారణకు అభివృద్ధిని మరిచి ఒక్క ఫ్యాక్టరీ నిర్మించలేదని దుయ్యపట్టారు. ప్రస్తుత శాసనసభలో జిల్లా అభివృద్ధి కోసం ఏ ఒక్కరూ మాట ఇవ్వడం లేదని ఈ పాదయాత్రతోనైనా సమస్యలపై గళం విప్పుతారని సిపిఎం తరపున అన్ని ప్రాంతాలవారీగా అభివృద్ధి ఈ పాదయాత్ర చేపడుతున్నామన్నారు. ఉదయగిరి వేనుకబడిన 8 మెట్ట మండలాలలో నిరుద్యోగ నిర్మూలన వలసలు అరికట్టేందుకు ఒక ఫ్యాక్టరీ నిర్మించాలని, ఇప్పటికి స్థితి గతి లేని సీతారాం సాగర్ నిర్మాణం పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో రామాయపట్నం పోర్టును పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నిర్మించాలని, నెల్లూరు ప్రజా వైద్యశాలను నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలన్నారు. అనేక స్థానిక సంస్థలపై అక్టోబర్ 3న బసినపల్లి నుండి ప్రారంభమయ్యే సిపిఎం పాదయాత్రను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దీన్ భాషా, ఎంపిటిసి కాకు విజయ, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, కె ఎన్ పిఎస్ నాయకులు సింహాద్రి, దుత్తలూరు సిపిఎం మండల కార్యదర్శి గుజ్జుల మల్లికార్జున, సీతారాంపురం సిపిఎం మండల కార్యదర్శి కోడె రమణయ్య, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనంలో అపశృతి

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని గంగవరం గ్రామంలో ఆదివారం జరిగిన గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. వివరాల మేరకు.. గంగవరం నుంచి ట్రాక్టర్లో వినాయక విగ్రహాన్ని పెన్నానదిలో నిమజ్జనం చేయడానికి తీసుకెళుతుండగా మార్గం మధ్యలో 33 కెవి విద్యుత్ తీగలు ఉండటంతో అవి విగ్రహానికి ఎక్కడ అడ్డు తగులుతాయని ఉద్దేశంతో కొందరు యువకులు వాటిని దోటితో పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఇంతలో ప్రమాదవశాత్తు విద్యుత్ తాపానికి గురు అవ్వడంతో అందులోని వారు ఒకసారిగా ఎగిరి కిందకు దూకేశారు. మురారి మనోజ్ కుమార్(21) అనే ఇంజనీరింగ్ విద్యార్థితో మరో నలుగురు యువకులు విద్యుత్ ఘాతానికి గురవడంతో అపస్మారక స్థితిలోకి చేరారు. వారిని గ్రామస్తులు నెల్లూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. తీవ్ర విద్యుత్ తాపానికి గురైన మనోజ్ కుమార్ చికిత్స పొందుతూ మృతి చెందగా మరో నలుగురు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోసాని వ్యాఖ్యలు సరికావు

ప్రజాశక్తి-కావలి : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై సినీనటుడు పోసాని కృష్ణ మురళి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.డి.విల్సన్ తీవ్రంగా ఖండించారు. ఆ వాఖ్యలు మాట్లాడింది పోసాని, అయినా.. మాట్లాడించింది ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డే అని అన్నారు. ఆదివారం "జర్నలిస్ట్ క్లబ్"లో మీడియాతో ఆయన మాట్లాడారు. నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కంచర్ల మురళీకృష్ణ, సి వి సి సత్యం, బెల్లంకొండ మాల్యాద్రి, భాస్కర్, ఉదయలక్ష్మి, మంద కిరణ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.


కొనసాగుతున్న టిడిపి దీక్షలు




ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముస్లిముల ద్రోహి అని, గత చంద్రబాబు ప్రభుత్వం ముస్లిములకు ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలనాన్నింటినీ రద్దు చేసి, ముస్లిములకు తీరని ద్రోహం చేశారని టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు విమర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలోని ముస్లిం మైనారిటీ నేతలు, మైనారిటీ విభాగం సభ్యులు, టిడిపి కుటుంబ సభ్యులతో ఆదివారం 11వ రోజు రిలే నిరాహార దీక్షలు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. మైనారిటీ మహిళలు "జగన్ హఠావో - చంద్రబాబు బచావో" అంటూ దీక్షలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ మహిళలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ముస్లిములకు ఏమి చేశారంటూ ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వంలో వచ్చే దులహన్ పథకం, రంజాన్ తోఫా, దుకాన్ మకాన్ వంటి పథకాలను రద్దు చేసి అన్యాయం చేశారని, రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ఓటర్లు అందరూ టిడిపి వైపే ఉంటారని స్పష్టం చేశారు. దీక్ష ముగింపు సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ మహిళ దీక్షకు అధిక సంఖ్యలో తరలివచ్చిన మైనారిటీ సోదరి, సోదరమణులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి తరిమికొట్టే బాధ్యత ప్రజలందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.



ప్రజాశక్తి-కలిగిరి : వైసిపికి రోజులు దగ్గరకు వచ్చాయని 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. టిడిపి మండల కన్వీనర్ బి.వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్ష కార్యక్రమంలో బొల్లినేని ఆదివారం పాల్గొన్నారు. తమ అధినేత చంద్రబాబు నాయుడుపై వైసిపి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టినంత మాత్రాన వైసిపి అధికారంలోకి రాలేదని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చేయలేని వైసిపి అధికారంలో నుంచి తప్పుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కాకు మహేష్, వేళ్ల నరేంద్ర, కట్టా వెంకటేశ్వర్లు, కొండపల్లి వెంకటరావు, సిహెచ్ జయరామిరెడ్డి, బొగ్గవరపు వేణు, జర్రపెద్ద అంకిరెడ్డి సిహెచ్ తాతయ్య, మాదాల శ్రీనివాసులు, చేరుకూరి వెంకటాద్రి, గంజం రాఘవేంద్ర, ఓసా మధు, పేరేచర్ల సుబ్బారావు, కిలారి కొండప నాయుడు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ముఖ్యమంత్రి బాబు నాయుడు అక్రమ అరెస్టుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.500 కోట్లు ఖర్చు చేశారని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆరోపించారు. ఆదివారం స్థానిక రంగనాయకుల దేవస్థానం నుండి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క రూపాయి అవినీతి చేయని 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నాయకునిగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆదర అభిమానం పొందారని ఒక గజదొంగ జగన్మోహన్ రెడ్డి సైకోగా ప్రవర్తిస్తూ అక్రమంగా చంద్రబాబును అరెస్ట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల నుండి బెయిల్ మీద తిరుగుతూ ముఖ్యమంత్రిగా చేస్తున్నావని సిఎంను దుయ్యబట్టారు. కార్యక్రమంలో టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, యువ నాయకులు సందాని, జనసైనికులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-వరికుంటపాడు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా త్వరగా బయటికి రావాలని టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి చంద్రా అబ్బాయ నాయుడు అంకాలమ్మ గుడిలో 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఆదివారం మండలంలోని మహ్మదాపురం పంచాయతీలో అమ్మవారి పొంగల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య నాయుడు తమ్ముడు అబ్బయనాయుడు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు 2024లో ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య నాయుడు, ప్రభాకర్ నాయుడు, శాఖమూరి శీను, గుర్రంకొండ సుబ్బారావు, కిలారి మురళి, రాజా, శాఖమూరి గౌతమ్, తోడెందుల రామకృష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : GUDUR

O.S.No.224 of 2022

Tamalapakula Sasi Rekha - Plaintiff
Vs
1. Kalakamjeri Suryanarayana and 5 others - Defendants

నోటీసు

To,
D1/R1: **Kalakamjeri Suryanarayana,**
S/o **Nagaraju,**
D4/R4: **Kalakamjeri Raja Rajeswari,**
W/o **K. Suryanarayana,**
D5/R5: **Tupakula Lakshmi @ Bhuvana,**
W/o **Gurusarath,**
D6/R6 : **Tupakula Gurusarath,**
S/o Not Known, All are residing at Kondandaramapuram, Manubolu Village, Post and Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది తన స్వాధీన అనుభవంలో ఉన్న దావా షెడ్యూలు ఆస్తిలోనికి ప్రతి వాదులు మరియు వారి మనుష్యులు ప్రవేశించకుండా పర్మినెంట్ ఇంజంక్షన్ కోరుతూ పై తెలిపిన కోర్టులో దావా మరియు ad-interim injunction కోరుతూ **I.A.No.288/2022** అను పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు దావా మరియు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే09-10-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వనం ప్రసాద్
వాదితరపు అడ్వకేట్, గూడూరు.